# పెళ్ళిచూపులు

నాకు పెళ్ళి చూపులని ఓ వారం రోజులు ముందుగానే మా నాన్న మా అమ్మతో చెప్పారు. ఆడవాళ్ళ జీవితం పెళ్ళితో మలుపు తిరుగుతుంది. అది అదృష్టమో, దురదృష్టమో తెలియని మలుపు. దానికి నాంది పెళ్ళి చూపులనీ ఎక్కడో చదివినట్టు గుర్తు. అందుకే నాకు పెళ్ళి చూపులనగానే నాలో నాకే తెలియని అలజడి మొదలైంది. ఈ పరిస్థితిని ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కోవల్సిందేనని తెలుసు. ఇప్పట్నుంచే దానికి ఆలోచించడం ఎందుకని ఎప్పటికప్పుడు దాన్ని గురించి పట్టించుకోకుండా చదువులో నిమగ్నమైపోయాను ఇన్నాళ్ళు.

అదేదో సినిమాలో ఒక హీరోయిన్‌కి పెళ్ళి చూపులు జరిగేవి. ప్రతీ పెళ్ళిచూపులకు వచ్చే ప్రతి పెళ్ళి కొడుకు ఒక ఫోటోను ఇచ్చి వెళితే, ఆ ఫోటోను ఆ హీరోయిన్స్ పక్కన ఉంచడం జరిగేది. అలా తన మనోఫలకమ్మీద ఎంతమందిని భాగస్వామిగా ఊహించుకోవాలో? ఎవరితో నా జీవితం ముడిపడి ఉందో నాకెట్లా తెలుస్తుంది. మ్యారేజ్ సెటిల్ అయినప్పుడే ఊహల్లో తేలిపోవాలనుకుంటే, అంతవరకు నా కన్నెమనసు ఓపిగ్గా ఉండలేక పోయింది. నా కళ్ళు సిగ్గును అభినయించడం నేర్చుకున్నాయి. నా పెదవుల చాటు నుండి సిగ్గు ముసి ముసిగా తొంగి చూడ్డం మొదలు పెట్టింది. స్నానం చేసేటప్పుడు నా ఒంటిని సున్నితంగా స్పృశించుకుంటూ పులకరించేది నా మనసు. ఇదివరకు చీర కట్టుకోవడంలో లేని శ్రద్ధ కనపరిచేదాన్ని. నాకోసం నేను చేసే ప్రతీ పని కాబోయే అతనికోసం అన్నట్టుగా ఉండేది నా ప్రవర్తన. నా భావనలో 'రాబోయే వ్యక్తి' పూర్తిగా కలిసిపోయాడు. నాలుకు రోజుల్లో నేను పూర్తిగా మారిపోయాను.

ఫలనా రోజున నా పెళ్ళి చూపులని ఆ రోజు తప్పకుండా రావాలని మా అక్కకు ఫోన్ చేసి మా అమ్మ చెప్పడంతో, ఎల్లుండి నా పెళ్ళి చూపులనగా మా అక్క వచ్చింది. వచ్చీ రావడంతో రాగం తీసింది. ''చెల్లాయి పెళ్ళికూతురాయెనే'' అంటూ. పెళ్ళంటే ఇష్టం లేదనీ, ముఖ్యంగా పెళ్ళి చూపుల్లో తంతు వ్యాపారంలో లేని అవినీతి ఉందని'' అనేదానిని. వ్యాపారం వేరు, సంసారం వేరు. దీనిపై నీ వెన్ని కామెంటు చేసినా పెళ్ళిచూపులు వద్దని ఖండించలేకపోయావు చూసావా? అంది.

ఆకాశంలో మధురమైన ఊహల ఊయల లాగుతుంటే ఆ మాటలు నన్ను భూమ్మీదకు విసిరేసాయి. మంచు తెరలు విడిపోయినట్లుగా నాలో కలిగిన భావనలు క్రమంగా కరిగిపోయాయి.

పెళ్ళి చూపులంటే స్పష్టంగా చెప్పలేని అయిష్టత. ఇది కారణమని చెప్పలేని నేను మౌనంగా పెళ్ళిచూపులకు సిద్ధపడ్డాను.

నాకు మొదటి పెళ్ళిచూపులనీ చాలా హంగామా చేసింది మా అక్క. కొత్త చీర కొనిపించింది. వచ్చేవాళ్ళకు నేను నచ్చాలనీ, నాకున్న అందాన్ని మరింత రెట్టింపు చేస్తూ, నాకు చేయించిన నగలన్నింటితో అలంకరించింది. నక్లెసు, ఒక గొలుసు, రెండు పేటల ముత్యాలహారం, చెవులకు బుట్టలు, మాటీలు తగిలించింది. వద్దు వద్దంటున్నా నుదుట పాపిడిచింది. పూలజడ చాలా శ్రద్ధ అలంకరించింది. పెళ్ళి కళ నీ ముఖంలో కనిపిస్తోంది. కళ్యాణ తిలకమొక్కటే తక్కువ ఈ అలంకరణలో చాలా అందంగా కనిపిస్తున్నావు అంటూ బుగ్గ మీద చిన్నగా ముద్దు పెట్టుకొంది. చెప్పొద్దూ. ఆ ముద్దు నాకు తియ్యగా అనిపించింది. ముస్తాబెందుకు చేసుకోవాలి? అని అడిగేదానివి కదూ! అద్దంలో నిన్ను నీవు చూసుకో ఎంత అందంగా కన్పిస్తున్నావో అంటూ నిలువుటద్దముందు నిలబెట్టింది. అద్దంలో నన్ను నేను చూసుకోగానే, నా స్నేహితులు చేసిన వ్యాఖ్యానాలు గుర్తొచ్చాయి.

''కాలేజీ బ్యూటీక్వీన్ కాంపిటేషన్‌లో పాల్గొంటే ఖచ్చితంగా నువ్వే గెలుస్తావు.''

''నీ అందమే నాకుంటే మిస్ ఇండియా పోటీకి వెళ్ళేదాన్ని.''

''నీకున్న అందచందాలు చూసి కట్నం అక్కర్లేదని నిన్ను పెళ్ళి చేసుకుంటారెవరైనా'' చిన్నగా నువ్వుకున్నాను. నవ్వును మరో విధంగా అర్థం చేసుకున్న మా అక్క నాకు తెలుసు నీకు నువ్వే ముద్దొస్తున్నవని అంది. ''నిన్ను చూసే ఆ పెళ్ళికొడుకు నిన్ను తప్ప మరెవ్వర్ని చేసుకోనంటాడు చూడు'' హాస్యమాడుతూ అంది మా వదిన.

వినయం, విధేయత, అణకువ కనపరుస్తూ తల వంచుకొని మెల్లగా నడువ్వు. లేకపోతే అమ్మ నాన్న విద్యతో పాటు అవి నేర్పించలేదనీ, ఇదేం పెంపకమనీ అనుకుంటారు మా అక్క అంది. ముందు గదిలోకి వెళ్ళగానే ఆశ్చర్యపోయాను. కుర్చీలు ఉండవలసిన చోటు చాప పరిచి ఉంది. నిన్న మా నాన్న మా అమ్మతో అన్న మాటలు గుర్తుకొచ్చాయి. సాంప్రదాయానికి ఆచార్య వ్యవహారాలకు చాలా విలువ ఇస్తారట వాళ్ళు అని. నా పెళ్ళి చెయ్యడం కోసం వాళ్ళకనుగుణంగా నా వాళ్ళు ప్రవర్తిస్తున్న తీరు నాకు బాధ కలిగించింది. నాకు చదువు, అందం, డబ్బు ఉండి కూడా మా వాళ్ళు ఇలా ఉంటే, చదువు, అందం ఉంటే, డబ్బులేని వాళ్ళు, చదువు ఉండీ డబ్బు లేనివాళ్ళు అందం లేనివాళ్ళు వాళ్ళ తల్లిదండ్రులు ఎలా ప్రవర్తించాలో, ఇంకెలా ప్రవర్తిస్తారో అనుకున్నాను.

మా అక్క రాకముందు పెళ్ళిచూపులకు నన్ను నేను కనపరుచుకోవడానికి ఎంతో ఆతురత చూపాను. మా అక్క నా మనసును, తిట్టినట్టుగా నేను తెలిసీ తెలియనట్టుగా మాట్లాడిన మాటలు గుర్తు చేసింది. లేకపోతే, ఆచారం, సంప్రదాయం పేరిట అడుగడుగునా, మగవారికి పట్టం కడుతూ, ఆడవాళ్ళకు న్యూనతా కల్పిస్తూ చేస్తూన్న పనులను పరిశీలించేదాన్ని కాదేమో ఇప్పుడు.

నా పేరు, నేను చదివిన చదువు అన్నీ తెలిసినా, ఏదైనా నాతో మాట్లాడించాలి. కాబట్టి అడిగారు. చెప్పాను. వంటావార్పు గురించి ప్రశ్నిస్తూ నా కనుముక్కు తీరును పరీక్షగా చూసారు. ఖరీదైన చీర కొంటున్నప్పుడు 'డామేజ్' ఎక్కడైనా ఉందేమోనని పట్టి పట్టి చూసే వైనం నాకు గుర్తొచ్చింది. పాట పాడమన్నారు. నేను పాడుతున్నంతసేపు వాళ్ళు చూపులతో గుచ్చి గుచ్చి చూస్తుంటే నా ఒళ్ళంతా జెర్రులు జరజరా పాకినట్టనిపించాయి.

నాకు తెలియకుండా జరిగిందది, ఒకసారి ... ను బస్సుస్టాపులో బస్సుకోసం నేను ఎదురు చూస్తున్నప్పుడు జరిగింది. ఎవరో ఎవర్నో కొట్టినట్టు వినిపించి పక్కకు తిరిగి చూసేసరికి మా అన్నయ్య 'రాస్కెల్' ఒంటరిగా ఆడపిల్ల బస్సుకోసం నుంచుంటే తినేసేలా చూడ్డమే. నా చెల్లెల్ని అలా చూడ్డానికి నీకెన్ని గుండెలు అంటూ చెంపలు

బాలామణి

వాయించేస్తున్నాడు. వాడు మా అన్నయ్య చేతిలో నుండి విడిపించుకొని పరుగెత్తి పోయాడు. అంతా ఒక్క క్షణంలో జరిగింది.

ఒకపక్క ఆనందం, మరోపక్క మా అన్నయ్యకు దెబ్బలు తగులుతాయోమోననే భయంతో జరుగుతున్నది తెలిసీ అన్నయ్య అదే లోపల 'బస్సు రాకపోతే నడుచుకుంటూ వెళ్ళు. లేదా ఆటోలో వెళ్ళు. అంతేకాని, బస్సుస్టాపులో బస్సు కోసం పడిగాపులు కాయవసరం లేదు అంటూ అటుగా పోతున్న ఆటోని పిలిచాడు. ఆ క్షణంలో నాకు ఇప్పుడు ఆ సంఘటన గుర్తొచ్చి కళ్ళకి మా అన్నయ్య ముఖంలోకి చూసాను. ఆనందంగా, మా అన్నయ్య నా వైపు చూస్తున్నాడు. ''అబ్బాయిని నువ్వు కూడా చూడమ్మా అంటే అతన్ని చూడాలనీ లేకపోయినా వాళ్ళకోసం నా తలెత్తి చూసాను. నేను ఆ గది నుండి లోపలికి నడిచి వెళుతుంటే నా వెనుకగా వాళ్ళు చూసిన చూపులు నా వొంటికి సూదుల్లా గుచ్చుకున్నాయి. అయినా ఆ కాస్త దూరంలో రెండడుగులు వేసిన నడకలో వాళ్ళకు ఏ లోపం కనిపిస్తుందో బహుశా, నా కాలు వంకరో, వేయి వంకరో తెలుసుకోవటానికేమో? నిజం చెప్పొద్దు సినిమా హీరోయిన్ని గుర్తుకు తెచ్చికుంటూ చాలా స్టయిల్ గా నడవాలనుకున్నాను. కాని భయం వేసింది. నేను ఎమ్.ఏ. చదివినా, ఈ తంతంగం వద్దని ఖండించలేక పోయాను.

వాళ్ళు చూసిన చూపులు తలచుకున్న కొద్దీ నా వళ్ళంతా జలదరించింది. వాళ్ళు చూసిన చూపులు నన్ను అవమానించినట్లుగా ఫీలయ్యాను. ఈ చీరతో సహా స్నానం చెయ్యాలనిపించింది.

నేను ఆ గది నుండి వచ్చిం తర్వాత మిగతా విషయాలు మాట్లాడుకుంటున్నారు.

''మాకు అమ్మాయి నచ్చింది. వచ్చే నెల్లో మంచి ముహూర్తాలున్నాయి''

''పాతికవేలు తగ్గించమంటున్నారనీ... మధ్యవర్తి చెప్పుతున్నాడు.

''లక్ష రూపాయల నగదు— పది తులాల బంగారం, విసిఆర్., ఆడబిడ్డ లాంఛనాలుగా పాతిక వేలు ఇవన్నింటికి ఒప్పుకునే పెళ్ళిచూపులు ఏర్పాటు చేసారనుకుంటున్నాము'' అంది స్త్రీ కంఠం.

''మా అబ్బాయి ఎమ్.ఎస్.సి. కంప్యూటర్ చదివాడు. వాడు చదివిన చదువుకు మేమడిగింది తక్కువే. ఇలా అడిగి మీరు మా అబ్బాయిని మమ్మల్ని చాలా అవమానించారు'' పురుష కంఠం.

''ఎంత మాట మా ఆర్థిక స్థోమతను బట్టి అలా అడిగామే గానీ, మాకా ఉద్దేశ్యం లేద''ని ప్రాధేయపడుతున్న మా నాన్నగారి గొంతు నాకు చాలా చిత్రంగా వినిపించింది. ఆఫీసులో 'చీఫ్' దగ్గర కూడా అలా మాట్లాడి ఉండరనిపించింది.

అంతకు తగ్గ సంబంధమే చూసుకోండి. చదువు ఉద్యోగం ఉన్న అల్లుడు కావాలనీ కోరిక ఉండగానే సరికాదు. హోదా, అంతస్తు లేకపోయినా మర్యాదస్థులతోనే వియ్యమొందాలనుకున్నాం. గౌరవం ఇచ్చి పుచ్చుకోవడం తెలియాలి. బేరసారాలు వేసి మమ్మల్ని అవమానపరిచే చీఫ్ క్వాలిటీ మనుష్యులతో సంబంధం కలుపుకోవాలనుకోవడం లేదు'' వెళ్ళిపోతున్న చప్పుడు.

పోస్టు గ్రాడ్యుయేట్ అమ్మాయి అయితే కట్నంలో కాస్త అటు ఇటు అన్నారనీ... మధ్యవర్తి ఏదో అంటున్నాడు. ఆ మాటలు విన్న నాకు చాలా బాధ అనిపించింది. ఇక వినలేక నా గదిలోకి వెళ్ళి తలుపు వేసుకొని బోల్టు పెట్టి మంచమ్మీద పడు



కున్నాను.

ఎంత అవమానం మాకిది ముఖ్యంగా మా నాన్నగార్కి. ప్రాజెక్టులో ఒక సి.ఇ. దగ్గర పనిచేసే ముగ్గురు సూపర్ ఇండెంట్ ఇంజనీర్లలో మా నాన్న గారొకరు. ప్రోగ్రాం ప్రకారం సంవత్సర కాలంలో ప్రాజెక్టు పని పూర్తి చేసి వర్క్ విషయంలో పెర్ ఫెక్ట్‌ని, సిన్సియర్ వర్కరని పేరు తెచ్చుకున్నాడు. ఏ 'చీఫ్ ఇంజనీరు వచ్చినా, ఆ సి.ఇ.కి మా నాన్నగారు కుడి భుజంగా మెలుగుతూ ఉంటారు. ఏడాది సర్వీసు ఉండడంతో, సర్వీసులో ఉండగానే నాకు పెళ్ళి చెయ్యాలనే ప్రయత్నంలో, నేను ఎమ్.ఎ. పూర్తి చేయకపోయినా పరీక్షలు వ్రాయకముందే పెళ్ళి చూపులు ఏర్పాటు చేసారు.

ప్రతి పనిలో పెద్ద తరహాగా వ్యవహరించి శెభాష్ అనిపించుకుంటారు. అలాంటి మా నాన్నగార్ని పెద్ద తరహా మనిషి కాదనీ, 'చీప్ క్యాలిటీ మనుషులని చిత్రించారు. ముఖం మీదనే ఉమ్మేసినట్లుగా ఎంత అవమానంగా మాట్లాడారు.

నాకు ఊహ తెలిసినప్పట్నుంచీ నాన్నగారు ఏ పరిస్థితుల్లోనూ తల దించుకోవడం నేను చూడ్లేదు. నా వల్ల అవమానపాలయ్యారు. ఆడపిల్లను కన్నవాళ్ళకు ఇలాంటి అవమానం జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఎదురు కాక తప్పదని వాళ్ళు సరిపెట్టుకొన్నా, వాళ్ళు చేసిన అవమానాన్ని సహించలేను. నేను నా కన్నవాళ్ళకిచ్చేది. నా తరపు నుండి అవమానాలా?

ఎదుటి మనిషిని నిందించిన వాళ్ళు పెద్ద తరహా మనుషుల్లా! మగపిల్ల వాడి తరపున వాళ్ళమనే అహంకారమా? ఈ అహంకారం వాళ్ళల్లో పెరగడానికి క్కారణం. ఆడపిల్లను కలిగిన వాళ్ళు వాళ్ళకు వాళ్ళను తగ్గించుకోవడం వల్లనా?

పాతిక వేలు తగ్గించమన్నందుకు వాళ్ళబ్బాయిని అవమానించటమా?... వాళ్ళు మా నాన్నను ప్రత్యక్షంగానూ, నన్ను పరోక్షంగాను అవమానించినట్టు వాళ్ళు గ్రహించుకుంటారా?

మా అన్నయ్యకు ఉద్యోగం వచ్చిన రెండేళ్ళకు పెళ్ళి చేసారు. కోడల్నుండి కాని కట్నం మా నాన్నగారు ఆశించలేదు. "కట్నం అడగలేదు. సారే పేరుతో మా ఇంటిని నింపకు, నువ్వు మా కోడలివి. నువ్వు మా ఇంటికి వస్తే చాలు" అన్నారు. అలాగని మా వదిన వట్టి చేతుల్తో రాలేక పోయింది. మా వదిన కాపురానికి వచ్చిం తర్వాత వేరే కాపురం పెట్టించి ఇంటి క్కావల్సిన ఫర్నిచర్ మా నాన్నగారు కొనిచ్చారు. నెలా నెలా నువ్వు నాకిచ్చిన నీ జీతంతోనే ఇవన్నీ కొన్నాను" అన్నారు. అలాంటి వ్యక్తిత్వమున్న మా నాన్నగారు, నా వల్ల మాట పడ్డారు.

కొడుకుని వీధుల్లో నిలబెట్టి ఆడపిల్ల ఉన్న ఇంటి ముందుకెళ్ళి అడుక్కుంటూ కొడుకును చూపిస్తూ, బేరసారాలు చేస్తున్న వీళ్ళు పెద్ద మనుష్యులా?

వాళ్ళు అడిగినవే కాకుండా, మరొక పాతికవేలు వాలెంటర్లీగా ఇవ్వాలట ఎంతో? వాళ్ళది.

పాతికవేలేమిటి, ఏభై వేలు కూడా మా నాన్నగారు ఇవ్వగలరు. కానీ, అలా ఎందుకన్నారో ఆలోచించగా దాని క్కారణం బోధపడింది.

మా అక్కకు పదహారేళ్ళ వయస్సులోనే పెళ్ళి చేసారట. వాళ్ళు కోరినంత కట్నంలో ఒక్క నయాపైసా తగ్గించకుండా వాళ్ళు అడిగినది లాంఛనాలతో పాటు అక్కను వాళ్ళ చేతిలో పెట్టారు.

కోరినవి కాదనకుండా ఇచ్చినందుకో ఏమో, ఇంకా ఎక్కువ అడిగి ఉంటే బాగుణ్ననుకున్నారు కాబోలు. ఏదో ఒక వస్తువును తీసుకురమ్మని బలవంతంగా మా అక్కను ప్రతీ పండక్కి పుట్టింటికి పంపిస్తూనే వున్నారు. గత పదేళ్ళ నుండీ, ఈ వస్తువులతో నీ సంసారం సుఖంగా సాగిపోతుందంటే అంతకన్నా కన్నవాళ్లక్కావల్సిందే ముంది అంటూ కొనిచ్చేవాళ్ళు.

వాళ్ళ పేరుతో తనే కావాలని అడిగి తీసుకెళుతున్నానుకుంటూరనే భయంతో నా దగ్గర కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ చెప్పేది. మా అత్తగారు, బావగారు వాళ్ళు అడిగినవి తీసుకెళ్ళకపోతే చాలా అసహ్యంగా, నీచంగా మాట్లాడుతారు. వాళ్ళు అనే మాటలు వింటే నేను వినలేను. వాళ్ళంటే నాకు చాలా భయం కూడాను. ఈ ఒక్క విషయంలో తప్ప మిగతా అన్నింటిలో నన్ను చాలా బాగా చూసుకుంటారు. మా అత్తగారయితే కాలు కదపనివ్వరు, కింద అడుగు పెట్టనివ్వరు.

అంతెందుకు నా పెళ్ళి చూపులకని వచ్చిన మా అక్కను చూడగానే మా అన్నయ్య అడిగాడు. "ఏవిటీ మీ అత్తింటి ఆజ్ఞ."

నాలు కుర్చీలున్న డైనింగ్ టేబుల్ స్థానంలో కొత్త మోడల్లో ఆరు కుర్చీల డైనింగ్ టేబుల్ వేయించాలట ఆర్డర్ పాస్ చేసింది మా అక్క.

మా అక్కలాగానే నన్ను పుట్టింటికి 'అది, ఇది' తెమ్మని పంపరని నమ్మకమేమిటి? అందుకే కాబోలు మా నాన్నగారు పాతివేలు తగ్గించమని అడిగి ఉంటారు.

కట్నం విషయంలో కళ్ళ ముందే ఇంట్లోనే అన్యాయం జరుగుతున్నా నాకు కట్నమిచ్చి పెళ్ళి చెయ్యాలనీ ఎందుకనుకుంటున్నారో? కట్నమివ్వకుండా పెళ్ళి చెయ్యాలనుకుంటే నాకే జన్మకు పెళ్ళి కాదని భయపడుతున్నారేమో? నా పెళ్ళి కాస్త ఆలస్యంగా జరగవచ్చు.

అంత మాత్రానికే కుటుంబానికి ప్రళయం సంభవించినట్లుగా భయపడ్డం దేనికి? కట్నం పుచ్చుకోవడం ఎంత నేరమో, ఇవ్వడం అంతే నేరమని తెలిసీ కూడా కట్నమివ్వడానికి సిద్ధపడుతున్న వీళ్ళ నేమనాలి? కట్నం ఇవ్వడానికి ఈ వ్యవస్థ చాటుగా ప్రోత్సహిస్తుందన్న మాట.

ఆచారాలకు సాంప్రదాయాలకు విలువనిచ్చే ఈ ఇంట్లో నేనిక పెళ్ళిచూపులకే కూర్చోను అంటే ఒప్పుకుంటారా? అయినా ఇదేమీ వ్యాపార సూత్రం అతన్ని కొనేది నేను. నేనే అణువుణువ పరిశీలనకు పరీక్షకు గురి కాబడుతున్నాను. ఇంకా నయం నేను తల్లిని కావటానికి అర్హత ఉందోలేదో నని పరీక్ష చేయిస్తాననలేదు. ఈ పురుషాధిక్యత సమాజం. ఏమో ముందు ముందు ఏం జరుగుతుందో ఎవరు చెప్పగలరు? అయినా పెరిగిన విజ్ఞానాన్ని వక్రంగా వాడుకోవడం అలవాటేగా.

కొన్ని క్షణాల క్రితం నన్ను అలరించిన అలంకరణ నన్ను వెక్కిరించింది. ఒక్కొక్క అలంకరణను తీసివేస్తూ ఆలోచిస్తున్నాను.

కన్నవాళ్ళిచ్చే కట్న కానుకల మీద నా అందం ఆధారపడి ఉందని తెలియక నా అందం గురించి



## రవీనాకి అందరూ ఇష్టమే

రవీనాటాండన్‌కి రాహుల్ రాయ్, మనీషా కోయిరాలా, దీపక్ తిజోరీ, అజయ్ దేవగన్ అంటే చాలా ఇష్టమట. కానీ పూజాభట్‌యే తనతో పూర్తిగా స్నేహ పూర్వకంగా వుండదట. 'ఎందుకలా?' అని అడిగితే

"పూజాభట్ ఓ మంచి అమ్మాయి. ఆమె స్వభావం చాలా మంచిది. ఏ విషయాన్ని పట్టించుకోదు. దేన్నీ కేర్ చేయదు. ఆమె ఇగో అనేది చాలా వుంది" అంటూ ఈర్ష్యగా చెప్పింది.

నా స్నేహితురాళ్ళ కామెంట్స్‌ని మరోసారి తలచుకున్నాను.

నా అందం, చదువు, గుణంకన్నా నేనిచ్చే కట్నం ముఖ్యం. దానిపైనే నా జీవితం ఆధారపడి వుందన్నమాట. ఒక నిశ్చయానికి వచ్చేను.

రెండు రోజుల తర్వాత నా నిర్ణయాన్ని చెప్పాను.

''పెళ్ళిచూపుల పేరుతో నఖశిఖ పర్యంతం గుచ్చి గుచ్చి చూడటం నాకు నచ్చలేదు. తెలిసినా తెలియనట్టే నాకు ఎబ్బెట్టుగా అనిపించింది. కొత్తగా పరిచయం చేస్తున్న ఫ్రెండ్ విధంగా పెళ్ళిచూపుల ఏర్పాటు చెయ్యండి. దానివల్ల కట్నాల విషయంలో ఏర్పడే తేడా వల్ల ఫెలయిన బాధ ఉండదు. నాకు అవమానం ఉండదు. అంతేకాదు కట్నమివ్వకుండా పెళ్ళి వేయగలిగితేనే పెళ్ళి చెయ్యండి డాడీ'' అన్నానంతే.

తరతరాల సాంప్రదాయాన్ని జీర్ణించుకున్న నా తండ్రిలో ఎన్నడూ చూడని కోపాన్ని చూసాను. నువ్వు చదువుతానన్న చదివించినందుకు నన్ను ఎదిరిస్తూ సలహాలివ్వగలంతటి దానివయ్యావన్న మాట. ఆడపిల్లవి హద్దులో వుండడం, మాట్లాడటం నేర్చుకో. వాళ్ళు ఏదో అన్నంత మాత్రాన ఈ సంబంధం తప్పి పోయిందనుకుంటున్నావేమో! ఈ సంబంధం సెటిల్ చేస్తున్నాను జాగ్రత్తగా మసులుకో అన్నారు.

వాళ్ళు మా నాన్నకు చేసిన అవమానాన్ని కసిగా మార్చి మాటలతో నన్ను హింసించారు.

మా అన్నయ్య, అక్క కోపంగా నావైపు చూసారు.

నేను అనిన మాటలు విన్న మా అమ్మ...

ఇదెక్కడి చోద్యమే. తరతరాల సాంప్రదాయమిది. నీవు కాదంటే ఈ సంఘం ఒప్పుకోదు. పెళ్ళిచూపులు జరగకుండా నీకు పెళ్ళెలా జరుగుతుంది. అంటే పెళ్ళి చేసుకోవా? పెద్ద దానికి మల్లే దీనికి ఈడేరిన వెంటనే పెళ్ళి చేసేస్తే బాగుండుపోయేది. ఈ కాలం వెపరీత్య మహిమ పెత్య దీనికి పెత్యం పెరిగి ఇలాగే మాట్లాడుతూ ఉంటుంది. అయినా ఆడపిల్లగా పుట్టినందుకు చిన్న చిన్న విషయాల్ని అవమానంగా భావిస్తారటే? ఆడపిల్లల్ని కన్నవాళ్ళం ఎన్ని మాటలైన పడతాం. ఎన్ని అవమానలైనా సహిస్తాం. నువ్వు అంతే. లేకపోతే నువ్వు నీ జీవితంలో సుఖ పడల్లేవు. సహనశీలి, ఓర్పు అనే మాటలు పట్టినే ఆడవాళ్ళకు రాలేదు. మంచి జరిగితే సంతోషించాలి. చెడు జరిగితే కర్మ అనుకోవాలి. అంతేకాని అవమానమని, అభిమానమని మడి కట్టుకోకూడదు. నీకు పెళ్ళి జరక్కపోతే మాకవమానం'' అంది మా అమ్మ.

ప్రత్యక్ష్యంగా మా ఇంటిల్లి పాదికి అవమానం జరిగినా, ఎవరూ బాధ పడట్లేదు. పైగా నా కర్మ అన్నట్టుగా మాట్లాడారు. అలాంటివాళ్ళు పరోక్షంగా నాకు జరిగిన అవమానం గురించి వీళ్ళెందుకు బాధపడతారు అనుకున్నాను.

సరియైన సమాధానమివ్వాలనీ అనుకున్నాను. కానీ ఆవేశాన్ని అణచుకున్నాను.

పెళ్ళిచూపుల పేరుతో నన్ను నేను అలంకరించుకుంటూ చూసి పోయే ప్రతివాళ్ళ కొడుకుకో నేను మానసికంగా దిగజారలేను. అనుక్షణం నేను 'ఆడదాన్ని' అనుకంటూ నాలో నేను చనిపోతూ బ్రతకను. బ్రతకలేను. నేనూ ఒక మనిషినేనని గుర్తించి పెళ్ళి చేసుకునే మగవాడి కొరకు ఎదురు చూస్తూ ఉంటాను.

లేకపోతే జీవితాంతం ఇలాగే ఉంటాను. పెళ్ళికోసం ఆత్మాభిమానం చంపుకోనవసరం లేదని చాటి చెపుతానని నిశ్చయించుకొన్నాను.

●



## భర్త చిత్రంలో భార్య హీరోయిన్

హీరోయిన్లుగా ఇమేజ్ సంపాదించి పెళ్ళి చేసుకుని, పిల్లలు కని, భర్తని వదిలేసి మళ్ళీ చిత్రపరిశ్రమలో కాలు పెడుతున్నారు కొందరు హీరోయిన్లు. ఉదాహరణగా రీనారాయ్.

అయితే కిమికాట్కార్ కూడా చిత్రాల్లో నటించింది, పెళ్ళి చేసుకుంది. ఆ తరువాత ఏం చేయాలని అనుకుందో మనకు తెలియదు కాని కిమి భర్త శాంతను స్వయంగా ఒక చిత్రం నిర్మిస్తున్నాడు. ఆ చిత్రంలో తన భార్యనే హీరోయిన్‌గా డిక్లేరు చేశాడు. కాని హీరో ఎవరో ఇంకా చెప్పలేదు.

### సూక్తులు

★ దృఢమైన భావనాబలం చేత ఏ తలపులు లేక సతే స్వరూపముగా మిగిలి ఉండటమే ఉత్తమ భక్తి.

—రమణమహర్షి

★ మనల్ని మనం తరచి చూసుకొంటే పెద్ద నారిం కెవరూ ఈ లోకంలో లేరని తెలుస్తుంది.

—కబీరుదాసు

★ మనం ఏం ప్రారంభించామన్నది కాక, మనం ముగించినదే మన విజయాన్ని నిర్ణయిస్తుంది.

—మదర్ థెరిస్సా

★ నరక మార్గము విశాలము, సుందరము. మోక్షమార్గము ఇరుకు, కష్టంతో కూడుకున్నది.

—ఏసుక్రీస్తు

★ ప్రేమ కష్టాలు ఎదుర్కొంటూ, ఇతరులకు సేవ చేయుటానికి కాలం వెచ్చించే వాడే నిజమైన మనుష్యుడు.

—ఇందిరాగాంధీ

★ ప్రేమంటే విసుగుపుట్టే నాటకానికి ఆకర్షణీయమైన తొలి డైలాగ్.

—విలియం కాన్‌గ్రీవ్

★ కాలు జారితే తీసుకోవచ్చు. కాని నోరు జారితే తీసుకోలేము.

—ఫ్రాంక్లిన్

★ పంచుకున్న ఆస్తులు విలువ కోల్పోవచ్చు కానీ, పంచుకున్న ప్రేమ మాత్రం చివరి దాకా విలువస్తుంది.

—చలం

★ ప్రేమ ఎప్పుడు అబద్దం ఆడుతుంది. తను శాశ్వతం అని.

—బ్రిగిట్టా బార్ డోట్

★ తేలికైన 'హృదయం' చాలాకాలం జీవిస్తుంది.

—వివేకానంద

★ శరీరానికి వ్యాయమం ఎలాంటిదో హృదయానికి ప్రేమ అలాంటిది.

—ఎడిసన్.

★ ఒక మనిషి గొప్పతనం అతని 'హృదయం'లో ఉంటుంది. మస్తిష్కంలోని, బుద్ధిలోగాని ఉండదు.

— గాంధీజీ.

★ 'హృదయానికి' ఎలాంటి భాషలేదు. 'హృదయం' హృదయంతో మాట్లాడుతుంది.

— గాంధీజీ.

డి.వి.ఎల్.నరేంద్ర